అభివృద్ధి తంత్రం.. సంక్షేమ మంత్రం!

ముషీరాబాద్ నియోజకవర్గంలో రెండవ సారి గులాబీ జెండా ఎగురవేసేందుకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రత్యర్థి పార్టీలు చేరుకోకముందే ప్రజల మనస్సులను గెలవాలని వ్యూహ రచన చేస్తున్నారు. అందుకు అభివృద్ధి మంత్రాన్ని, సంక్షేమ తంత్రాన్ని పాటిస్తున్నారు.



- అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్న 'ముఠా'
- చాపకింద నీరులా గుట్టుచప్పుడు కాకుండా ప్రచారం

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ కొన్ని రోజులుగా పాదయాత్రలు చేస్తున్న నేపథ్యంలో ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను తీర్చేందుకు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం(సీడీపీ) పేరుకింద నిధులను వెచ్చిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. దీనికి తోడు స్పెషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గ్రాంట్ ఫేస్–1, 2 కింద రూ. 20 కోట్ల నిధులను వెచ్చించి రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్‌ల పనులను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నారు. దీనికి తోడు ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో విద్యుత్ శాఖకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్ల షిఫ్టింగ్, విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ వంటి కార్యక్రమాలను ప్రజల విజ్ఞప్తి మేరకు నెరవేరుస్తున్నారు.

- ఇది ఒక్క పక్క కొనసాగిస్తూనే మరోపక్క పార్టీలో ఉన్న అంతర్గత కుమ్ములాటలు, తగాదాలను పరిష్కరించేలా ప్రయత్నిస్తున్నారు.
- అవసరమైన పార్టీ అధినాయకత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నారు.
- నిన్నమొన్నటి వరకు ఎడమొహం పెడమొహంగా ఉన్న నాయిని నర్సింహారెడ్డి అల్లుడు వి.శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ నేరుగా వెళ్లి కలిశారు. మరుసటి రోజు వి.శ్రీనివాస్‌రెడ్డి అనుచరులతో ఆత్మీయ సమావేశాన్ని కూడా నిర్వహించి ఉన్న గ్యాప్‌ను పూడ్చేందుకు ప్రయత్నించారు.
- నియోజకవర్గంలోని ఆలయ కమిటీలకు, బస్తీ కమిటీలకు, అపార్ట్‌మెంట్ వాసులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు చందాల రూపంలో నిధులను కూడా అందజేస్తున్నట్లు సమాచారం.
- యువతను ఆకర్షించేందుకు క్రికెట్ కిట్‌ల వంటి వాటిని కూడా ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే పంపిణీ చేశారు. ఇక బోనాలు, వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా మండపాలకు ఇతోధిక ఆర్థిక సాయాన్ని కూడా అందజేస్తూ వారి మనస్సులను గెలుచుకుంటున్నారు.
- ఎవరైనా మరణించిన, ఎవరి ఇంట్లోనైనా పెండ్లిళ్లు జరిగినా వెళ్లి ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఇక కుల సంఘాలు, మహిళా సంఘాలతో ప్రత్యేకంగా సమావేశాలు అవుతున్నారు. వేరే పార్టీలలో అసంపూర్తిగా ఉన్న వారిని కూడతీసి బీఆర్ఎస్ పార్టీలో జాయినింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.
- ఇదంతా ఒక ఎత్తైతే ప్రభుత్వం అందించే వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ వివిధ సంక్షేమ పథకాలు అందుకున్న వారి జాబితాను సిద్ధం చేసుకొని వారి ఇళ్లి ప్రత్యేకంగా కలిసేందుకు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశారు. వారు ఇప్పటికే ఆ పనిలో నిమగ్నమై ఉన్నారు.
- ముఠా గోపాల్ తనదైన శైలిలో ఎన్నికల ప్రచరంలోకి సమాయత్తం అవుతున్నారు. వీటన్నింటినీ పరిశీలించేందుకు ఆయన కుమారుడు ముఠా జైసింహ తెరవెనుక ఉండి ప్రణాళికలను రూపొందిస్తున్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీఎస్ఎస్‌పీడీసీఎల్–11 కేవీ ఆజామ్‌బాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనుల నిమిత్తం పలు ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ విజయ్‌భాస్కర్ తెలిపారు. గోల్నాక ఫీడర్ పరిధిలో అంబర్‌పేట్, జైస్వాల్ గార్డెన్, తులసీనగర్, తిరుమల్‌నగర్, మారుతీనగర్, చే నెంబర్ ఫీడర్ పరిధిలో గోల్కొండ చర్చ్, అశోక్‌నగర్, తిలక్‌నగర్, వెజిటెబుల్ మార్కెట్ తదితర ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు.

ఇంద్రసేనారెడ్డికి ఆర్.కృష్ణయ్య అభినందన



కాచిగూడ: త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డిని శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, టి.నందగోపాల్, నీలం వెంకటేష్ తదితరులు కలిసి శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు సుధాకర్, అంజి, రాజేందర్, అనంతయ్య, పెంటప్ప, విద్యానంద్, శివ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్‌పీ నేతల పాదయాత్ర

ముషీరాబాద్: రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లి లంబాడా బస్తీ, శ్రీరామ్‌నగర్ బస్తీలలో శుక్రవారం బీఎస్‌పీ సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జి పి.నరేందర్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. బీఎస్‌పీ పార్టీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇటీవల బీఎస్‌పీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ముస్లి, మైనార్టీ కన్వీనర్ అబ్రార్‌హుస్సేన్, జిల్లా ఇన్‌చార్జి పిట్ల బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు విశ్వచారి, బండారి శ్రీనివాస్, పరమేశ్వర్, రహీంఖాన్, విశ్వనాథ్ మహారాజ్, హరిప్రసాద్, దుర్గాప్రసాద్, రాజు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

నివాళి.. పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు

ముషీరాబాద్: రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె సంస్మరణ సభ శుక్రవారం స్వగ్రామం వేల్పూరులో జరిగింది. ఈ సభకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై మంజులమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని పరామర్శించారు. ముఠా గోపాల్ వెంట లక్ష్మీగణపతి దేవాలయ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు శంకర్‌ముదిరాజ్, ఎం.వి.జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మాలలకు 12 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి

కవాడిగూడ: జనాభా ప్రాతిపదికన మాలలకు అన్ని రాజకీయ పార్టీలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 12 స్థానాలు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మాలల హక్కుల సాధనకై మాలల మహాధర్నా చేపట్టారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ జాతీయ అధ్యక్షుడు ఉస్తాద్ రాజు, జేఏసీ వర్కింగ్‌చైర్మన్ తాళ్లపల్లి రవి, కో చైర్మన్ గద్దం సత్యనారాయణ, మందాల భాస్కర్, ఎం. ప్రభాకర్, వైస్‌చైర్మన్ జి. గంగారాం, నవీన్, తుమ్మ శ్రీనివాస్, కో కన్వీనర్‌లు ఎం.వినోద్, ప్రభాకర్, వీరస్వామి తదితరులు హాజరయ్యారు.

సరస్వతీదేవిగా శారదాంబ



నల్లకుంట: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆరో రోజైన శుక్రవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని నల్లకుంట శంకరమఠంలో సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శారదాంబ కనువిందు చేసింది. సాయంత్రం సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత, రాష్ట్రపతి పురస్కార గ్రహీత అయ్యగారి శ్యామసుందరం బృందంచే నిర్వహించిన వీణావాద్య కచేరీ ఆహూతులను అలరించింది. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

ఘనంగా రుద్ర సహిత రాజశ్యామల యాగం



యాగంలో పాల్గొన్న సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి తదితరులు

కాచిగూడ: నారాయణగూడలోని పద్మశాలీ భవన్‌లో శుక్రవారం రుద్ర సహిత రాజశ్యామల యాగాన్ని వైభవంగా నిర్వహించారు. అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి పాల్గొని ప్రారంభించారు. 'దసరా నవరాత్రుల సందర్భంగా బ్రహ్మశ్రీ డాక్టర్ పాశికంటి ధనుంజయ శాస్త్రి ఆచార్యత్వంలో రుద్ర సహిత రాజశ్యామల యాగం, మహాపూజ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్, కందగల్ల స్వామి, బొల్లా శివశంకర్ యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 23వ తేదీ వరకు పూజా కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సిలువేరు సునిత, పురుషోత్తం, రంగారాములు, తాటిపాముల వెంకటేశ్వర్లు, పుట్టా రుషికృష్ణ, గాడిపెల్లి సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన మహిళలతో ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ నాగమయ్యకుంటలో అనూష, అంజమ్మ, రేణుక, శ్రీలక్ష్మి, మంజులతో పాటు పలువురు మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్, హరీష్, నాగులు, జ్ఞానీ, కిషోర్, రవియాదవ్, సత్యనారాయణ, రాజు, ఏ.శ్రీనివాస్, మాధవ్, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం



రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బాబర్ తదితరులు

ముషీరాబాద్: పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తథ్యమని కాంగ్రెస్ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు బాబర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం భోలక్‌పూర్ బడీమసీద్ వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలమైన శక్తిగా తీర్చిదిద్దడంతో పాటు అన్ని వర్గాల ప్రజల ఆమోద యోగ్యమైన పథకాలను ప్రవేశపెట్టిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చిత్రపటానికి భోలక్‌పూర్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాబర్ మాట్లాడుతూ... అవినీతి, కుంభకోణాలలో కూరుకుపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కుతో తుంగలో తొక్కుతామని అన్నారు. ముషీరాబాద్‌లో అంజన్‌కుమార్‌యాదవ్ విజయం సాధించి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ అయూబ్, మోసీన్, సోహెల్, ఇమ్రాన్, నదీం, నజీర్, శంషూభాయ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం



అంబర్‌పేట పీటీసీలో రక్తదాన శిబిరంలో పీటీసీ ప్రిన్సిపాల్ మధుకర్‌స్వామి

అంబర్‌పేట: సమాజంలో పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని అంబర్‌పేట పోలీసు శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ పి.మధుకర్‌స్వామి తెలిపారు. పోలీసు అమవర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అంబర్‌పేటలోని పోలీసు శిక్షణ కేంద్రంలో మేగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ప్రిన్సిపాల్ ప్రారంభించి రక్తదానం చేసిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. అనంతరం మధుకర్‌స్వామి మాట్లాడుతూ... విధి నిర్వాహణలో పోలీసులు చూపిస్తున్న త్యాగం ఎంతో గొప్పదన్నారు. సమాజంలో పోలీసు పాత్ర కీలకమన్నారు. రక్తదానంతో ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చని, పోలీసులకు విధులతో పాటు సమాజిక సేవా గుణం కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రక్తదాన శిబిరాన్ని లయన్స్ క్లబ్ గ్రీన్‌ల్యాండ్స్, రాంకీ ఫౌండేషన్ సంస్థల సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో పీటీసీ వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.పిచ్చయ్య, జి.జగన్, డీఎస్పీలు పి.లక్ష్మీకాంత్, టి.లక్ష్మీ, కేవీ. విజయ్‌కుమార్, ఎ.శ్రీధర్ రెడ్డి, ఏఓ రామరావు, రాంకీ ఫౌండేషన్ ప్రతినిధులు రాంరెడ్డి, సుజాత, సుమలత, లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్ లక్ష్మీకుమారి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గాజాపై సైనిక దాడికి వ్యతిరేకంగా నిరసన



రాంనగర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న ప్రజాపంథా నేతలు

ముషీరాబాద్: సీపీఐఎంఎల్ ప్రజాపంథా గ్రేటర్ హైదరాబాద్ కమిటి ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తాలో పాలస్తీనాకు సంఘీభావంగా ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి వ్యతిరేకంగా శుక్రవారం రాంనగర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. భారత ప్రజలు పాలస్తీనాకు సంఘీభావం తెలపాలని ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి వ్యతిరేకంగా నిలపడాలని అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న నరేంద్రమోడీ విధానాలను వ్యతిరేకించాలని ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ప్రజాపంథా గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం.హన్మేష్ మాట్లాడుతూ... అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ గాజాపై నరమేధం సృష్టిస్తుందని ఆరోపించారు. కనీస యుద్ధ నియమాలను పాటించడం లేదని ఇప్పటి వరకు సుమారు ఐదు వేల మందిని చంపివేశారని ఆస్పత్రి మీద బాంబు దాడి చేసి 500 మందికి పైగా మట్టు పెట్టారని పేర్కొన్నారు. నాయకులు ఎస్.ఎల్.పద్మ, స్వరూప, ప్రదీప్, ఎస్.నాగేశ్వర్‌రావు, రామకృష్ణ, అనిల్, రవికుమార్, కిరణ్, వరలక్ష్మి, పుష్ప, ప్రభాకర్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను వీడనున్న మాజీ కార్పొరేటర్ రవీందర్



మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ రవీందర్

కవాడిగూడ: తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్రపోషించిన తెలంగాణ ఉద్యమకారులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా మోసం చేసిందని దోమలగూడ మాజీ కార్పొరేటర్ టి.రవీందర్ ఆరోపించారు. ఉద్యమకారుల పట్ల బీఆర్ఎస్ అనుసరిస్తున్న విధానలతో విరక్తి చెంది, తన సొంత గూటికి చేరే యోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం కొన్ని రాజకీయ పార్టీలు తమ పార్టీలోకి రావాలని ఒత్తిడి చేస్తున్నట్లు ఆయన వివరించారు. శుక్రవారం దోమలగూడ అడ్వకేట్స్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుల పట్ల బీఆర్ఎస్ పార్టీ నేతలు అనుసరిస్తున్న విధానాలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలలో తమను భాగస్వాములు చేయకపోవడం ఉద్యమకారులను కించపర్చడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సారథిగా వ్యవహరించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎవరినీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి రాజకీయ నిర్ణయం తీసుకుంటానని, అవసరమైతే ఉద్యమకారుల పక్షాన ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసి ఎన్నికల బరిలోకి దిగుతానని ఆయన వెల్లడించారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

కాచిగూడ: బతుకమ్మ ఉత్సవాలు కాచిగూడ పరిధిలో వైభవంగా జరుపుకుంటున్నారు. కళాశాలలు, కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్లు, ఆలయాలు, విద్యాసంస్థల్లో వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా రూపొందించి వేడుకలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం పలు చోట్ల మహిళలు, యువతులు, విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ కోలాటం, దాండియా ఆడుతూ సందడి చేశారు. బర్కత్‌పురలోని శ్రీమతి ఎ.శ్యామలదేవి మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకొన్నారు.



సాయికృష్ణ న్యూరో హాస్పిటల్‌లో...

సాయికృష్ణ న్యూరో హాస్పిటల్‌లో...

కాచిగూడలోని సాయి కృష్ణ న్యూరో హాస్పిటల్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను ఆస్పత్రి ఎండీ డాక్టర్ ఎ.ఆర్.రెడ్డి ప్రారంభించారు.



తెలంగాణ యువతి మండలి కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

బీఆర్ఎస్‌లోకి నాగేష్‌ముదిరాజ్?

- ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో రహస్య మంతనాలు



నగేష్‌ముదిరాజ్

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎం.నగేష్‌ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీలోకి చేరే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో అనిల్‌కుమార్‌యాదవ్‌కు ప్రస్తుతం అంజన్‌కుమార్‌యాదవ్ కాంగ్రెస్ టికెట్ ఇవ్వడంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. స్థానికుడైన తనకు అవకాశం ఇవ్వకుండా పార్టీ అధిష్టానం స్థానికేతరులకు టికెట్ ఇస్తూ తమకు అన్యాయం చేస్తుందని ఆయన బహిరంగంగానే విమర్శలు చేశారు. ఈ క్రమంలో నాగేష్‌ముదిరాజ్‌ను తన పార్టీలో చేరి పోటీ చేయాలని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రతిపాదించారు. బీజేపీలోకి రావాలని డాక్టర్ కె.లక్ష్మణ్ ఆయనతో మాట్లాడారు. బీఆర్ఎస్ అధిష్టానం కూడా నాగేష్‌ముదిరాజ్‌తో మాట్లాడి పార్టీలో చేరాలని ఇటీవల ఆహ్వానించింది. మూడు పార్టీల నుంచి వచ్చిన ప్రతిపాదనను పరిగణలోకి తీసుకున్న నాగేష్‌ముదిరాజ్ బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ నాగేష్‌ముదిరాజ్‌తో శుక్రవారం రాత్రి రాంనగర్‌లోని ఇందిరా ఎస్టేట్ అపార్ట్‌మెంట్‌లో నివాసంలో ఉంటున్న బీఆర్ఎస్ సానుభూతి పరులు, పూర్వ ఐజీ ఆకుల నర్సింహ్మా ఇంట్లో సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో నాగేష్ ముదిరాజ్ డిమాండ్లను ఎమ్మెల్యే అంగీకారం తెలిపినట్లు తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో మంత్రి కేటీఆర్ సమక్షంలో నాగేష్‌ముదిరాజ్ తన అనుచరులతో బీఆర్ఎస్‌లో చేరనున్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా విజయానంద్

ముషీరాబాద్: బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బి.విజయానంద్ నియమితులయ్యారు. శుక్రవారం సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య విజయానంద్‌కు నియామకపత్రాన్ని విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో అందజేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, సి.రాజేందర్, అనంతయ్య, నందగోపాల్, అంజి తదితరులు పాల్గొన్నారు.



విజయానంద్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య